# తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ దాడి

- ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

జిల్లెలగూడ చందన చెరువు కట్టపై తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,తదితరులు

బడంగ్‌పేట, డిసెంబర్ 10: సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయకుండా కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్ట పై ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఆమె మంగళవారం క్షీరభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ బిడ్డలను అవమానించే విధంగా చేసిన ఏకైక ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని ఎందుకు మార్చారో ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. కేసీఆర్ నమూనాలను చెరిపివేయడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని ఆమె ఆరోపించారు. తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన బతుకమ్మను తొలగించడం దారుణమన్నారు. మహిళల పై రేవంత్ రెడ్డికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించుకున్న రోజే ఆడపడుచులైన ఆశా వర్కర్ల పై దాడి చేశారన్నారు. ఇంత దారుణంగా వ్యవహరిస్తే ఎలా అని అన్నారు. తెలంగాణ చరిత్రను తూడ్చి పెట్టాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో ముందుకు సాగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్‌కు భాసటగా నిల్చారన్నారు.

**కేసీఆర్ మహిళల ఆత్మగౌరవాన్ని పెంచారు..**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడారని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకానికి ఒక సామాజిక అంశం ఉందన్నారు. కల్యాణ లక్ష్మి పథకం పెట్టడం వలన బాల్య వివాహాలను నియంత్రించారన్నారు. దీంతో అమ్మాయిలు ఉన్నత చదువుల పై దృష్టి సారించారన్నారు. కేసీఆర్ కిట్టు పెట్టడం వలన తల్లి బిడ్డల ఆరోగ్యంగా ఉండాలని పథకం తీసుకురావడం జరిగిందన్నారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడానికి న్యూట్రీషన్ కిట్టు ఇచ్చారన్నారు. మగ బిడ్డ పుడితే రూ.12వేలు, ఆడ బిడ్డ పుడితే 13వేలు ఇచ్చారని గుర్తుచేశారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలను రద్దు చేశారన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎందుకు ఇవ్వడం లేదన్నారు. మహేశ్వరం నియోజక వర్గానికి మంజూరైన రూ.271కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేశారని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మాజీ ఎంపీపీ సిద్ధాల లావణ్య బీరప్ప, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీతా బాల్ రాజ్, ధాన కర్ణా చారి, దీప్ లాల్ చౌహాన్, రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు ధనలక్ష్మి రాజ్‌కుమార్, రాజేందర్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు విజయ లక్ష్మి, లలిత, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**తల్లిని మార్చడం కాదు.. తలరాతలు మార్చాలి..**

ఎల్బీనగర్: ప్రభుత్వాలు మారితే ప్రజల తలరాతలు మారాలి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చైతన్యపురి ప్రభాత్‌నగర్‌లోని తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ కాలంలో రూపొందించిన తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమ ర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తూ చరిత్ర ఆనవాళ్లను నాశనం చేసేందుకు కుట్ర చే స్తోందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెర వేర్చేందుకు పనిచేయాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, సీనియర్ నాయకుడు అనంతుల రాజారెడ్డి, సొంటి చంద్రషేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ పులిపాటి త్రివేది, పవన్‌కుమార్, జయశ్రీ, గట్టు శ్రీనివాస్, రమణారెడ్డి, జలంధర్, నిరంజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సమస్యలను గాలికి వదిలిన రేవంత్...**

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు బీఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం చేశారు. తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీ, మహేశ్వరం మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి రూపం మార్చడం పై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీస్తున్నారన్నారు. మార్పు తీసుకొస్తామని తెలంగాణ తల్లిని మార్చేస్తారా అన్నారు. టీఎస్‌ను తొలగించి టీజీ తీసుకురావడం మార్పు అనిపిస్తుందా అన్నారు. ప్రజల సమస్యలను గాలికి వదిలి పెట్టి అనవసర విషయాలో తల దూర్చుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్జ గంటి అర్జున్, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి , బీఆర్ఎస్ నేతలు సంరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, ముత్యాల కృష్ణ, లిక్కి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రాజ్, మహేందర్ రెడ్డి ఉన్నారు.

**నమూనాలను మార్చేందుకు కుట్ర..**

కందుకూరు: తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం హైదరాబాద్,శ్రీశైలం రహదారి కందుకూరులో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు . ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనేగౌని దామోదర్‌గౌడ్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం యొక్క రూపాన్ని మార్చారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నమూనాలను ప్రభుత్వం మార్చే కుట్ర చేస్తుం దన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల రామక్రిష్ణారెడ్డి, బర్కం వెంకటేశ్, గుయ్యని సామయ్య, తల్లొజు లక్ష్మాణాచారి, వెంకట్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

**తెలంగాణ తల్లిని మార్చడం దుర్మార్గం..**

ఆర్కేపురం: కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహం చూస్తుంటే కాంగ్రెస్ తల్లి అనే భావన కలుగుతున్నదని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చడాన్ని నిరసిస్తూ మంగళవారం ఆర్కేపురం చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజల తలరాతలు మారుస్తానని హామీ ఇచ్చి తెలంగాణ తల్లిని మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గానికి నిదర్శనమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తూ చరిత్ర ఆనవాళ్లు నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లిని అవమానిస్తే రాష్ట్ర ప్రజలను అవమానించినట్లే అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ ఉల్టా ఆలోచనలు చేస్తుందన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేయడం, పేర్లు మార్చడం గాకుండా ప్రభుత్వం ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, మారోజు రామాచారి, కొండ్ర శ్రీనివాస్, ఎం.ఏ.సాజీద్, రామ్‌నర్సింహగౌడ్, సిద్ధగోని వెంకటేశ్ గౌడ్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, జగన్, బాలుశ్రీ, శంకర్, వెంకటేశ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నినదిస్తున్న రామిడి రాంరెడ్డి, తదితరులు

కందుకూరులో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్కేపురం చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ

## రేవంత్ దుశ్చర్యలకు కన్నీరు పెడుతున్న తల్లి

తెలంగాణ తల్లి చిత్రపటాకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి

సైదాబాద్, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా మంగళవారం యాకుత్‌పురా నియోజకవర్గంలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోట్లాది మంది ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్యలతో తెలంగాణ తల్లి కన్నీరు పెడుతుందన్నారు. ఉద్యమ సమయం నుంచి ఇప్పటి వరకు తెలంగాణ తల్లి విషయంలో అభ్యంతరాలు చెప్పని కాంగ్రెస్ నాయకులు కేవలం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలను, విగ్రహాలను, పేర్లను మార్చుటమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్ట్ చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఐఎస్ సదన్, కుర్మగూడ, సంతోష్‌నగర్, గౌలిపురా డివిజన్ల అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, దర్శనం నర్సింగ్ రావు, చింతల శ్రీనివాస్, ప్రవీణ్ రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల శివకుమార్, కార్తీక్ గౌడ్, ఇబ్రహీం పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్‌వాడీలకు పంపండి

మాట్లాడుతున్న మహేశ్వరం ప్రాజెక్టు సీడీపీఓ శాంతి శ్రీ శాంతిశ్రీ

కందుకూరు, డిసెంబర్ 10 : చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని మహేశ్వరం ప్రాజెక్టు సీడీపీఓ శాంతి శ్రీ తెలిపారు. లేమూరు సెక్టారు పరిధిలోని అగర్‌మియాగూడ అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రసాన, అక్షరాభ్యాసం, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 6 నెలలు నిండిన పిల్లలకు తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం తినిపించాలని సూచించారు. తల్లి పాలను బిడ్డకు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ నిరోధించవచ్చని తెలిపారు. తల్లికి కలిగే లాభాలను వివరించారు. పుట్టిన బిడ్డకు తల్లి ముర్రు పాలను తాగించాలని కోరారు. తద్వారా తల్లి బిడ్డలు శ్రేయస్కరంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీలత, ఉపాధ్యాయులు వినోద్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ బాలమణి, గర్భిణులు, తల్లులు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిబ్బంది సేవలు అభినందనీయం

సిబ్బందిని సత్కరించిన చిలుక ఉపేందర్‌రెడ్డి, కాలనీ వాసులు

ఆర్కేపురం, డిసెంబర్ 10 : ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఆర్కేపురం నివాసుల ఐటీడీఈఎస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణాపురం కాలనీలో విద్యుత్ వీధి దీపాల, వాటర్ వర్క్స్, జీహెచ్ ఎంసీ పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ సిబ్బంది, గార్డెన్ వర్కర్లు, డాక్టర్స్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక సేవా వేత్త చిలుక ఉపేందర్‌రెడ్డి హాజరై సర్వీస్ ప్రొవైడర్లను ఘనంగా సత్కరించి కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం కాలనీలో నివాసులందరికీ సేవలందిస్తున్న వారందరి సేవలు అభినందనీయమన్నారు. ఇంత అద్భుతమైన కార్యక్రమం చేపట్టిన సొసైటీ కార్యదర్శి రామారావు, ఇతర సభ్యులను అభినందించారు. మహిళా మండలి సభ్యుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, నరహరిరావు, గణేశ్‌బాబు, గోపాల్, మునిపల్లె శ్రీనివాస్, శ్రవణ్, సుధాకర్‌రావు, నీలిమ, రాధ, విజయలక్ష్మి, స్వప్న, అర్చన, పుష్ప, సరిత, సురేఖ, మాధవి, డాక్టర్స్ పద్మకుమారి, రాజశేఖర్, సునీల్ కుమార్, లక్ష్మణ్, శ్రీధర్‌రావు, నరసింహరాజు, నరసింహమూర్తి, యాకయ్య, రవి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌నగర్ ఫేస్-3లో ప్రీక్రిస్మస్ వేడుకలు

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ

ఆర్కేపురం, డిసెంబర్ 10 : క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేస్-3లో తెలంగాణ పాస్టర్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా అరవింద్‌శర్మ హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు దుప్పట్లను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ హానరబుల్ ప్రెసిడెంట్ ఎలీష, ప్రెసిడెంట్ జాన్, ప్రధాన కార్యదర్శి వసంత్ కుమార్, కోశాధికారి విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్స్ తిమోతిబాబు, ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ రాజు, సంజీవ, గంట డేవిడ్‌రాజ్, ఐజాక్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, కంచర్ల శేఖర్, బాలుశ్రీ, ముచ్చింతల జగన్, మహమ్మద్ జాహెద్ పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

సైదాబాద్, డిసెంబర్ 10 : మానవ జాతి అభివృద్ధికి, నాగరికత మనుగడకు మానవ హక్కులు ప్రాథమికంగా ఎంతో అవసరమని శ్రీవెంకటేశ్వర జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గంధం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం చంపాపేటలోని శ్రీవెంకటేశ్వర జూనియర్ కాలేజీలో నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు మానవ హక్కుల అవగాహన అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి, జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, పరువు మర్యాదల లాంటి భావనలను నిజ జీవితంలో సాధకం చేసుకోవడానికి మానవ హక్కుల ఆవశ్యకతను ఐక్యరాజ్య సమితి గుర్తించిందన్నారు. దీంతోనే ఆయా దేశాల్లో మానవ హక్కులను ప్రపంచ మానవాళికి అందించేందుకు ఈ రోజును అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయన్నారు. మానవ హక్కులను కాపాడటానికి ప్రపంచ దేశాలు కృషి చేయాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిందని, ప్రజల హక్కులపై సమగ్ర అవగాహన, నిరంతరం ప్రజా అప్రమత్తత రాజకీయ విలువలు పాటించటం ద్వారా వసుధైక కుటుంబం సార్థకం చేసుకోగలదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సునీత, శివరామ శర్మ, రాజారెడ్డి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో ముందడుగు వేయాలి

ఎల్బీనగర్, డిసెంబర్ 10: మాలలు ఐకమత్యంతో ముందడుగు వేయాలని చెన్నూరు శాసనసభ్యుడు వివేక్ వెంకట్‌స్వామి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మాల సంఘాల ముఖ్య నాయకులు మన మాలల సొసైటీ ఆధ్వర్యంలో చెన్నూరు శాసన సభ్యుడు వివేక్ వెంకటస్వామిని ఆయన నివాసంలో కలిసి మాలల సింహగర్జన సక్సెస్ అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో అడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సర్వయ్య, కో కన్వీనర్ మందాల భాస్కర్, మన మాలల సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పార్శపు శ్రీధర్, సీనియర్ నాయకులు టేకుమల్ల మహేశ్‌కుమార్, జీవన్, కడారి పెంటయ్య, నాగభూషణం, కట్టా వెంకటేశ్, మద్దెల నర్సింహ, శంకర్‌బాబు, మద్దెల రమేశ్, పార్శపు మధు, రెడ్డిమాల కృష్ణ, నర్సింహ, రొయ్య నర్సంహ, చేపూరి శంకర్, తిరుమలేశ్, సునీల్, కోదండ సురేశ్, సంఘి సతీశ్, మారాతి భిక్షపతి, రాసమల్ల శ్రీనివాస్, చంగల్ చంద్రమోహన్, జగన్, సామలేటి సాయి, కంఠం మహేందర్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్‌ను సందర్శించిన బీదర్ విద్యార్థులు

ఆయుష్ సంస్థను సందర్శించిన బీదర్ ఆయుర్వేద వైద్య కళాశాల విద్యార్థులు

సైదాబాద్, డిసెంబర్ 10 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని గడ్డి అన్నారంలోని ఆయుర్వేద పరంపర సంస్థను మంగళవారం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ శ్రీ సిద్ధరామేశ్వర్ ఆయుర్వేద వైద్య కళాశాల రెండో సంవత్సర విద్యార్థులు సందర్శించారు. ప్రొఫెసర్ డాక్టర్ జితేంద్ర,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సయుజ్య, డాక్టర్ శ్రీకుట్టి, డాక్టర్ అల్తాఫ్ పర్యవేక్షణలో చదువుతున్న విద్యార్థులు ఆయూష్‌కు వచ్చి పలు అంశాలను పరిశీలించారు. ఆయూష్ సంస్థల పనితీరును, గ్రంథాలయంలోని పురాతన, సంగ్రహాలయంలోని తాళ పత్ర గ్రంథాలు, వైద్య చికిత్స చరిత్ర సంబంధించిన విషయాలను డాక్టర్ జి.పి. ప్రసాద్, డాక్టర్ సంతోష్‌మానే, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సాకేత్‌రామ్‌లు వివరించారు.

## స్పా సెలూన్ ముసుగులో వ్యభిచారం

ఎల్బీనగర్, డిసెంబర్ 10: స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకుడిని, విటుడిని చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగోలు చౌరస్తాలోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న స్పానిష్ స్పా సెలూన్‌ను నాగోలు గోల్డెన్ విల్లాకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి నడుపుతున్నాడు. స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు దాడి చేసి అందులోని 8 మంది మహిళను రెస్క్యూ చేశారు. నిర్వాహకుడు శ్రీకాంత్‌రెడ్డిని, విటుడు బూక్య రమేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## విద్యార్థి అదృశ్యం

పవన్(ఫైల్)

హయత్‌నగర్, డిసెంబర్ 10: విద్యార్థి అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్, భాగ్యలత శాంతినగర్‌కు చెందిన కుమావత్ బొమారం కుమారుడు పవన్, కొత్తపేటలోని తపస్య జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 7న కళాశాలకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన పవన్ తిరిగి ఇంటికి రాలేదు. కుమారుడి ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా దొరకలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికతో అసభ్య ప్రవర్తన రెండేండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు,డిసెంబర్10: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడు రాంకుమార్‌కు రెండేండ్ల జైలుశిక్ష, మూడు వేల జరిమానా విధిస్తూ, బాలికకు లక్ష రూపాయల పరిహారం అందచేయాలని రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో న్యాయమూర్తి పద్మావతి మంగళవారం తీర్పునిచ్చారు. ప్రత్యేక పీపీ సునీత కథనం ప్రకారం..ఎల్‌బీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బండ్లగూడ, నాగోల్‌కు చెందిన బాలిక తన కుటుంబంతో కలిసి ఉంటుంది. బాలిక నానమ్మ కూరగాయలు అమ్ముతూ ఉండేది .అయితే 2020 ఏప్రిల్ 30న బాలిక నానమ్మ లేకపోవడంతో బాలిక కూరగాయలు అమ్ముతూ ఉండగా నిందితుడు బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక తండ్రి జరిగిన ఘటనపై ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జీ షీటు దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

## అయ్యప్ప దేవాలయంలో చోరీకి యత్నం

మన్సూరాబాద్, డిసెంబర్ 10: గుర్తు తెలియని దుండగుడు అయ్యప్ప దేవాలయంలోకి చొరబడి హుండీలోని నగదును కాజేసేందుకు యత్నించిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, మన్సూరాబాద్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం రాత్రి పూజల అనంతరం ఆలయాన్ని మూసివేసి వెళ్లారు. రాత్రి 12 గంటల సమయంలో దుండగుడు ఆలయం వెనుక భాగం నుంచి లోనికి చొరబడి హుండీని బయటకు తీసుకువచ్చాడు. హుండీని బైకుపై తీసుకుని వెళ్తుండగా.. అదే సమయంలో అటువైపు నుంచి బైకుపై వెళ్తున్న యువకులు గమనించి అడ్డగించే ప్రయత్నం చేశారు. హుండీని, బైకును అక్కడే వదిలేసిన నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో యువకులను బెదిరించి అక్కడి నుంచి పారిపోయాడు. విషయాన్ని తెలుసుకుని అక్కడికి చేరుకున్న అయ్యప్పస్వామి దేవాలయ చైర్మన్ సత్యప్రియ గురుస్వామి ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలను సేకరించారు. ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు అక్కడికి చేరుకుని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. నిందితుడు వదిలి వెళ్లిన బైకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ కెమెరా